కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలి




ఇందిరాపార్కు, శ్రీరమణ చౌరస్తాల్లో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

కవాడిగూడ: మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఉద్దేశిస్తూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని.. మహిళలకు క్షమాపణ చెప్పాలని ముషీరాబాద్ నియోజకవర్గం ఏ అండ్ బీ బ్లాక్ అధ్యక్షుడు వీడీ కృష్ణ, అంజియాదవ్ డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం ఇందిరాపార్కు చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ ఏఅండ్‌బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు మధుమతి, కవాడిగూడ మహిళా అధ్యక్షురాలు కవిత బీఆర్ఎస్ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేఆర్‌కే ప్రసాద్, మారిశెట్టి నర్సింగ్‌రావు, పోతరాజు భాస్కర్, సాయిబాబా, ప్రభాకర్, శాంతికుమార్, బాబ్జి, జగదీష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల కేటీఆర్ వ్యాఖ్యలు దారుణం

అంబర్‌పేట: ఉచిత బస్సు పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్న తెలంగాణ మహిళల పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు శంభూల ఉషాశ్రీకాంత్‌గౌడ్ అన్నారు. కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో అంబర్‌పేటలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేదల మహిళల పట్ల కేటీఆర్‌కు కనీస గౌరవం లేదని ఆమె మండిపడ్డారు. పేద మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం ఎంతో మేలు చేస్తోందన్నారు. మహిళల పట్ల గౌరవం లేని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అందిస్తున్న సేవల పట్ల తన అక్కసును వెళ్లగక్కడం దారుణమన్నారు. తెలంగాణ మహిళా లోకం కేటీఆర్ వ్యాఖ్యలను గమనించి భవిష్యత్‌లో వారికి తగిన బుద్ధి చెపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాల్లు శాంతమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఇది ఉద్యమ సారథికి దక్కిన గౌరవం

గ్రేటర్ హైదరాబాద్ టీజేఎస్ అధ్యక్షుడు నర్సయ్య



ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాంకు అభినందనలు తెలుపుతున్న టీజేఎస్ నాయకులు

ముషీరాబాద్: శాసన మండలి సభ్యుడిగా (ఎమ్మెల్సీ)గా ప్రమాణస్వీకారం చేసిన తెలంగాణ ఉద్యమ రథసారథి, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. కోదండరాంను శుక్రవారం ఉద్యమకారులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్చం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శాసన మండలి పరిషత్‌లో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన టీజేఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ టీజేఎస్ అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తరువాత ఉద్యమ సారథికి దక్కిన గౌరవమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సేవలను వినియోగించుకోవాలని త్వరలో జరగబోయే కార్పొరేషన్ చైర్మన్ల నియామకాల్లో కూడా టీజేఎస్‌కు సీట్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్, నగర ఉపాధ్యక్షులు జైపాల్‌రెడ్డి, నగర బీసీ సెల్ అధ్యక్షులు ఎస్.జశ్వంత్‌కుమార్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రవియాదవ్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్‌గౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన బీసీ–ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి

కవాడిగూడ: తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొ. కోదండరాం శుక్రవారం ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా తెలంగాణ బీసీ–ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి నేతలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ సంఘం ఎదర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని ఆయనను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ బాగయ్య, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి, ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ముఠా గణేష్, తెలంగాణ ప్రదేశ్‌గంగపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు అంబటి మల్లయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాంకు బీసీ నేతల సన్మానం



ప్రొ. కోదండరాంను సత్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ

కాచిగూడ: తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం.కోదండరామ్ ఎమ్మెల్సీగా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఆయనను ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు నందగోపాల్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది

ఆప్ డాక్టర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డా. లక్ష్మనాయుడు

కవాడిగూడ: కలకత్తాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో మహిళ వైద్యురాలిని అతికిరాతకంగా హతమార్చిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మనాయుడు డిమాండ్ చేశారు. లిబర్టీలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ... ప్రాణాలు కాపాడే డాక్టర్లకే భద్రత లేకపోతే మిగిలిన వారి పరిస్థితి ప్రశ్నార్థకమని అన్నారు. అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు కలిసి మహిళలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

కేటీఆర్ బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలి

బీజేపీ మహిళా నాయకురా గీతామూర్తి

కాచిగూడ: ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని శుక్రవారం ఒక ప్రకటనలో బీజేపీ మహిళా నాయకురాలు గీతామూర్తి అన్నారు. 'ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు చేసుకోవచ్చు'అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. ఇకనైనా కేటీఆర్ తన నోటిని హద్దులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. లేకుంటే మహిళాల పక్షాన చీపుర్లతో సన్మానించేందుకు సైతం వెనుకాడమని హెచ్చరించారు. వెంటనే మహిళలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

టూవీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ నూతన కార్యవర్గం



ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని వీఎస్‌టీ యూనియన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 200 మంది టూవీలర్ మెకానిక్‌లు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం.జగన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జగదీష్, కోశాధికారిగా వెంకటరావు, ఉపాధ్యక్షులుగా బల్లా ప్రశాంత్, ఎస్‌వీ రెడ్డి, శ్రీనివాస్, సజ్జాద్, తిరుపతి, సీతాబాలకృష్ణ, రాజు, కరుణాకర్ తదితరులు నియమితులయ్యారు.

మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి కృషి చేయాలి



శివపటేల్‌కు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న ఆర్‌వీ మహేందర్ కుమార్

కాచిగూడ: రాజకీయాలకు అతీతంగా మున్నూరుకాపులు సంఘటితమై ఒకే వేదికపైకి వచ్చి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని మున్నూరుకాపు సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్‌వీ మహేందర్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం బర్కత్‌పురలోని మున్నూరుకాపు సంఘం కార్యాలయంలో ఆయన సంఘం ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో వెనుకబడిన మున్నూరుకాపుల అభివృద్ధే లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బర్కత్‌పురలోని సంఘ కార్యాలయంలో ప్రతినెలా రెండు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ పాల్గొని సంఘ అభివృద్ధికి తగు సూచనలు, సలహాలు చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్‌గా దేశెట్టి శివ పటేల్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నేత జె.వెంకటేశ్వర్లు, వాసాల వెంకట్, రాజేష్, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మాతా వాకర్స్ క్లబ్ నల్లకుంట, రఘువీర్ విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరామ ఎడ్యూకేషన్ సొసైటీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాతావాకర్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మురళీధరుడు, పాఠశాల హెచ్‌ఎం సుబ్బలక్ష్మి, క్లబ్ కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, సభ్యులు కేశారావు దేశ్‌పాండే, కె.శ్రీనివాస్, రాధి కారాణి, ఆయుష్ సాయి, అల్లాడి శోభాదేవి తదితరులు పాల్గొన్నారు.



సెల్లార్లలో నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి



కాచిగూడ జుడియో షోరూమ్ వద్ద నీటిని తోడే పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

కాచిగూడ: భారీ వర్షాలతో లింగంపల్లిలోని వివిధ అపార్ట్‌మెంట్స్ సెల్లార్లలోకి వచ్చిన వర్షపు నీటిని శుక్రవారం జీహెచ్‌ఎంసీ సిబ్బంది మోటార్లతో తొలగింపజేశారు. కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్ ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. సెల్లార్లలో నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ విశ్వతేజ, డీఈ పవన్, నరేష్, బీజేపీ నేతలు మల్లికార్జున్, వాసు, నాగరాజు, ఆర్.సంతోష్, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అటల్ బిహారి వాజ్‌పేయి సేవలు మరువలేనివి



అటల్ బిహారి వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

చిక్కడపల్లి: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతిని శుక్రవారం గాంధీనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా వాజ్‌పేయి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. గాంధీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రత్న సాయిచంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, నాయకులు జి.శ్రీకాంత్, వీఎస్టీ రాజు, ఉమేశ్, నవీన్‌కుమార్, ఎండీ మహబూబ్, జి.బాలకృష్ణ, జి.అరుణ్‌కుమార్, సత్యం, అనంద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశం

కాచిగూడ: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే దళిత జాతుల ఐక్యత మహా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఎస్సీ, ఎస్టీ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్ వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. ఈ నెల 18వ తేదీన హిమాయత్‌నగర్‌లోని పరివర్తన లా చాంబర్స్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

కాచిగూడ: ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ 7వ మహాసభలను ఆగస్టు 31, సెప్టెంబర్ 1, 2వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభల పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 31న ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వీఎస్‌టీ నుంచి ఇందిరాపార్క్ వరకు మహిళా ప్రదర్శన ఉంటుందని, అనంతరం ఇందిరాపార్క్ వద్ద బహిరంగ ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా మహిళలపై హింస పెరిగిందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సమున్నత, కావేరి, పుష్ప, సు జాత, ప్రేమలత, సంతోషి, ప్రమీల, ఆర్.సీత, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

సాక్షి, సిటీబ్యూరో: రాధాస్వామి సత్సంగ్ నల్లకుంట బ్రాంచి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరగనుంది. ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యానగర్‌లోని ఎస్‌వీఈఎస్ హై స్కూల్‌లో ఈ శిబిరం అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు, కళ్ల జోళ్లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నం. 92900 90006, 90104 88488లో సంప్రదించాలని కోరారు.

చెత్త కుండీలను తొలగించండి



అమరవీరుల స్థూపం వద ఉన్న చెత్తను పరిశీలిస్తున్న సీపీఎం కార్యదర్శి శ్రీనివాస్

ముషీరాబాద్: బషీర్‌బాగ్‌లోని విద్యుత్ అమరవీరుల స్మారక స్థూపం పక్కన ఏర్పాటు చేసిన చెత్త కుండీలను తొలగించాలని సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌కు లేఖ రాశారు. విద్యుత్ అమరవీరుల స్మారక స్థూపం ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని సీపీఎం జూన్ నెలలో దరఖాస్తు చేయగా అభివృద్ధి పనులు చేపడతామని ఇంజినీరింగ్ అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య విభాగం అధికారులు స్మారకస్థూపం పక్కనే మూడు చెత్త కుండీలను ఏర్పాటు చేసి స్మారక స్థూపం పరిసరాలన్ని దుర్వాసనతో నింపారు. చనిపోయిన పావురాలను అక్కడే వేశారు. ఒక వైపు మేము స్మారక స్థూపం అభివృద్ధి చేయమంటే అది చేయకపోగా అక్కడే చెత్త డబ్బాలు ఏర్పాటు చేయడంపై జీహెచ్‌ఎంసీ అంతర్యాం ఏమిటని ఆయన ప్రశ్నించారు. 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా బషీర్‌బాగ్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో ముగ్గురు కార్యకర్తలు అమరులయ్యారని వారి గుర్తింపుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్థూపం వద్ద ప్రతిఏటా ఆగస్టు 28న సభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించకపోవడం అన్యాయం అన్నారు. వెంటనే స్థూపం వద్ద ఏర్పాటు చేసిన చెత్తకుండీలను ఏర్పాటు చేయాలని కోరారు.

సేవ్ బంగ్లాదేశ్ హిందూస్.. సేవ్ హ్యూమానిటీ

కాచిగూడ: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అరాచకాలు, హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో గోల్నాకలో శాంతి ర్యాలీ నిర్వహించారు. 'సేవ్ బంగ్లాదేశ్ హిందూస్.. సేవ్ హ్యూమానిటీ'అంటూ ప్లకార్డులు చేతబట్టి ముందుకు సాగారు. హిందూవులపై దాడులు చేయడాన్ని అందరూ ఖండించాలని విశ్వహిందూ పరిషత్ ధర్మప్రసాద్ సంపర్క ప్రముఖ్ రాపర్తి రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా. ఎన్.గౌతంరావు, హిందూ శేఖర్, వాసు, కుమార్, వాహిని ప్రవీణ్, బజరంగ్ సేన శశిధర్, నర్సదాస్, సంతోష్, వర్మ, నవీన్ కుమార్, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



గోల్నాకలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సంఘాల నాయికులు, వీహెచ్‌పీ నేతలు

హైకోర్టు ఏజీపీగా గడేకర్ల చాణక్య నియామకం



కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు యువక మండలి సభ్యులు గడేకర్ల చాణక్య హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (పంచాయతీరాజ్ శాఖ)గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లో చాణక్యను రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు, యువకమండలి రాష్ట్ర కన్వీనర్ కోళ్ల మోహన కృష్ణ, మున్నూరుకాపు న్యాయయవాదుల సంఘం ప్రధానకార్యదర్శి కొండూరు వినోద్ కుమార్ అభినందనలు తెలిపారు.

ఐఈఆర్‌పీ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి

ఎమ్మెల్సీ ప్రొ. కొదండరాం, ప్రొ. హరగోపాల్



మాట్లాడుతున్న ప్రొ. హరగోపాల్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రభుత్వ పాఠశాలలో వికలాంగ విద్యార్థులకు రెండు దశాబ్దాలుగా బోధిస్తున్న 756 మంది ఐఈఆర్‌పీ ఉపాధ్యాయులను వెంటనే క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ ప్రొ. కొదండరాం, ప్రొ. హరగోపాల్ కోరారు. తెలంగాణ ఇంక్లూజివ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ పర్సన్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం, ప్రొ. హరగోపాల్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశం హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగ పిల్లలకు ఐఈడీ స్కీమ్ ద్వారా ప్రత్యేక ఉపాధ్యాయులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించి విద్యాబోధన చేయిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఐఈఆర్‌పీ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ అంశం గురించి ఆలోచన చేసి డీఎస్సీలో కలపలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ పోస్టులను డీఎస్సీ 2024లో కలపడంతో ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో వికలాంగుల పిల్లలకు బోధన అందిస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు భవిష్యత్‌లో ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తోందన్నారు. మణిపూర్, హర్యానా, పంజాబ్ లాంటి రాష్ట్రాలలో వికలాంగ పిల్లలకు విద్యాబోధన అందిస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యూలర్ పద్ధతిలో నియమించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా సర్వీసును పరిగణలోకి తీసుకొని సంవత్సరానికి ఒక మార్కు ఇస్తూ కనీసం 20 మార్కులు తగ్గకుండా వెయిటేజీ కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యమక్రమంలో ఐఈఆర్‌టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మన సంస్కృతిని భావితరాలకు అందించాలి

బీఆర్ఎస్ నేత నగేష్ ముదిరాజ్



సత్కార గ్రహీతలతో నగేష్‌ముదిరాజ్, దైవజ్ఞశర్మ, విక్కీ మాస్టార్

చిక్కడపల్లి: మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరముందని బీఆర్ఎస్ నేత నగేష్‌ముదిరాజ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకొని బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధినేత విక్కీ మాస్టార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి త్యాగరాయ గానసభలో నిర్వహించిన రంగ్ మేళాలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారులు, వర్ధమాన కళాకారుల కూచిపూడి, భరత నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం కూచిపూడి, భరతనాట్య గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు దైవజ్ఞ శర్మ, కల్చరల్ రమేష్‌కుమార్, త్రినాథ్‌బాబు, తోకల సాయిసుప్రీతి, మోక్షిత, అమృతవర్షిణి, పాలకొల్లు ఆనందమయి, బల్లా బిందుశ్రీ, భారతి, శైలజ, భాను తదితరులు పాల్గొన్నారు.

స్పందించారు.. తొలగించారు.. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు!



టీఆర్టీ క్వార్టర్స్‌లో వినోద్ భోంస్లే ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకుంటున్న బీజేపీ నేత వినయ్‌కుమార్

సాక్షి ఎఫెక్ట్..



గానసభ వెనుక రోడ్డులో చెట్ల కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని టీఆర్టీ క్వార్టర్ నం.44లో ఉండే వినోద్ భోంస్లే ఇంటిలోకి వర్షపునీరు వచ్చి చేరడంతో ఇంట్లోని సామగ్రి తడిసి ముద్దయ్యింది. 'ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు'అనే శీర్షికతో శుక్రవారం 'సాక్షి'లో ప్రచురితమైన వార్తకు గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని స్పందించారు. ఈ సందర్భంగా బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్‌తో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఇళ్లలోకి నీరు రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు రత్నసాయిచంద్, దోనేటి సత్యం, శ్రీకాంత్, ఉమేష్, సాయికుమార్, ఆనంద్‌రావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పనులను పర్యవేక్షించిన విద్యుత్ అధికారులు..

వివేక్‌నగర్ చిక్కడపల్లి, వివేక్‌నగర్, త్యాగరాయ గానసభ, పీపుల్స్ పార్క్, కాపువాడ, లేబర్ కార్యాలయం తదితర ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి చెట్ల కొమ్మలు విరిగిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. సుమారు 10గంటల పాటు విద్యుత్ సరఫరా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం డీఆర్‌ఎఫ్ బృందం, విద్యుత్ అధికారులను అప్రమత్తం చేయడంతో చెట్టు కొమ్మలను తొలగించారు. విద్యుత్ ఏడీ మక్బూద్, ఏఈ పవన్ పనులను పర్యవేక్షించారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో స్థానికులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవం.. వరలక్ష్మి వ్రతం

అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో శ్రావణ శుక్రవార పూజలను దేవాలయాలు, ఇళ్లలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారి ప్రత్యేక పూజాలు నిర్వహించి భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. మహిళలు ఇళ్లలో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించుకున్నారు.

– అంబర్‌పేట/చిక్కడపల్లి



బతుకమ్మకుంటలోని మైసమ్మ ఆలయంలో భక్తులు



ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని లక్ష్మీగణపతి ఆలయంలో పూజలు



వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో..



అంబర్‌పేటలో వరలక్ష్మి వ్రతంలో మాజీ కార్పొరేటర్ పద్మావతిరెడ్డి